ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శనివారం, జులై 04, 2026


## మిడ్జిల్ గల్లీ నుంచి సీఎం కుర్చీ దాకా.. 'రేవంతన్న' 20 ఏండ్ల కిర్రాక్ ప్రస్థానం!

### నెట్టింట సీఎం భావోద్వేగ ట్వీట్!


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4:** మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలిటిక్స్‌లోకి వచ్చి కరెక్ట్‌గా 20 ఏళ్లు నిండిన సందర్భంగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. రేవంత్ రెడ్డి నుంచి జనాల గుండెల్లో 'రేవంతన్న'గా ఎదగడం తన లైఫ్‌లోనే ఒక మరపురాని మధుర జ్ఞాపకం అని మురిసిపోయింది. మిడ్జిల్‌లో ఒక సాధారణ పొలిటికల్ కార్యకర్తగా స్టార్ట్ అయిన తన ప్రయాణం.. ఇవాళ రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరడం జనాల నమ్మకం, ఆశీర్వాదాలే కారణమని సీఎం చెప్పుకొచ్చిండు. ఈ 20 ఏండ్ల జర్నీలో ఎన్నో విజయాలు చూసినా, మరెన్నో సవాళ్లను ఎదుర్కొన్నా.. పబ్లిక్ సమస్యలపై మాత్రం నిరంతరం ఫైట్ చేస్తూనే ఉన్నానని అన్నాడు. తాను పవర్‌లో ఉన్నా, అపోజిషన్‌లో ఉన్నా ఎప్పుడూ జనాల తోటే ఉన్నానని.. ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితాన్ని కోట్ల పదాలతో చెప్పినా తక్కువేనని పేర్కొన్నాడు. ప్రతి



కష్టసుఖాల్లో తన వెన్నంటి నడిచిన కార్యకర్తలకు, దోస్తులకు, శ్రేయోభిలాషులకు రేవంతన్న దండాలు పెడుతూ థాంక్స్ చెప్పిండు.



కొండగట్టులో మహాద్భుతం.. బండ నుంచి ఉబికి వస్తున్న నీరు! రోగాలను నయం చేసే గుణం ఉందంటూ.. 2



ఈ నెల 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు.. కీలక బిల్లులు, రాజకీయ సమీకరణాలపై ఉత్కంఠ 2



అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం- ప్రజలపై భారం పడకుండా చూశాం: మోదీ 2



మొగుడిని చంపేటోళ్లకి.. పెళ్లాన్ని బొంద పెట్టేటోళ్ల కౌంటర్! మెట్రోల బుక్కుల లడాయి! 3







# పైన పటారం.. కింద లోటారం!

- రోడ్డు నరకప్రాయం.. పిల్లర్లకు రంగుల సింగారం.!
- బండి నడపాలంటే 'సచ్చిబతకాలె'..
- ఏందిరయ్యా ఇదీ..దేన్తోటి నవ్వాల్నో..
- సమజ్ అయితలేదంటున్న జనం..
- నవ్వుకుంటివి గాక నాకేం సిగ్గు అంటున్న సార్లు.
- అంబర్ పేటల ఇదీ లెక్క...

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 4:**

అది గల్లీ రోడ్డు కాదు.. సిటీలనే మస్తు ఫేమసైన అంబర్‌పేట మెయిన్ రోడ్డు. పొద్దుగాల లేచింది మొదలు రాత్రి దాకా వేలాది మంది జనం, వందలాది బండ్లు తిరిగే దారి.

కానీ, ఇక్కడి పరిస్థితి చూస్తే "అంగిట్ల అన్నీ ఉన్నాయ్ గానీ.. అల్లుడి నోట్లో శని ఉందంటూ" తయారైంది. పైకెళ్లి చూస్తే అద్దం లెక్క మెరిసిపోయే ఫ్లైఓవర్ కనిపిస్తుంది కానీ.. కిందికి దిగి సర్వీస్ రోడ్డు మీద చూస్తే మాత్రం 'నరకం' అంటే ఎట్లుంటదో లైవ్‌ల కనిపిస్తుంది.

### ఐదేండ్ల సంది అదే పంచాయితీ.. అడుగడుగునా గోతులే!

"ఇంట్లో ఈగల మోత.. బయట పల్లకీల మోత" అన్న చందంగా ఉంది జీహెచ్ఎంసీ పెద్ద సార్ల తీరు. ఐదేండ్ల సంది అదే పంచాయితీ నడుస్తుంది. రోడ్డు మధ్యలో ఒక పెద్ద అడ్డంకి, దానికి తోడు ఒక ఇరవై మీటర్ల దాకా అడుగడుగునా గోతులు. వాన పడ్డా, పడకపోయినా ఆ గుంతల నిండా మురికి నీళ్లే.. బాగ్ అంబర్‌పేట దిక్కు నుంచి వచ్చే వరద నీరంతా ఇక్కడే జమాయించి, బండ్లు నడిపేటోళ్లకు చుక్కలు చూపిస్తున్నాయి. ఎప్పుడు ఏ బండి ఏ గుంతల పడి బోర్ల పడుతదో తెల్వక జనం ఆగమాగమైతున్నారు.

### బోనాల జాతర వస్తుంటే.. పట్టించుకోరా సార్?

ఇగ..మస్తు పెద్దగ జరిగే అంబర్‌పేట మహంకాళి బోనాల జాతర దగ్గరికొస్తుంది. ఊరు ఊరంతా ఏకమై అమ్మవారికి బోనాలు ఎత్తుకుని వచ్చే టైం ఇది.

భక్తులు నడుచుకుంటూ పోయే దారిలోనేమో మురికి నీళ్లు ఉప్పొంగుతున్నాయి. "గుడ్డి కన్నా మెల్ల మేలు" అన్నట్టు.. ఎన్ని సమస్యలు ఉన్నా కనీసం టెంపరేరీగా రోడ్డుకు డాంబర్ తోనైనా మరమ్మతులు నిర్వహించాల్సి ఉన్నా అధికారులు మాత్రం అస్సలు పట్టించుకుంటలేరు.. నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారు.

### పైన మిట మిట.. కింద లొట లొట!

ఇగ ఇప్పుడు అసలైన ముచ్చట ఏందంటే.. "తినడానికి తిండి లేదు కానీ.. మీసాలకు సంపెంగ నూనె" అన్నట్టుంది మన అధికారుల నిర్వాకం. గత రెండు రోజుల నుంచి అంబర్ పేట ఫ్లైవోవర్ పిల్లలకు లక్షలాది రూపాయల వ్యయంతో జీహెచ్ఎంసీ బ్యూటిఫికేషన్ పనులు ప్రారంభించింది. కింద పిల్లర్లకు కలర్లు వేస్తూ అందంగా రకరకలా బొమ్మలతో పెయింటింగ్ వేస్తూ అంగత్తెలెక్క ముస్తాబు చేస్తున్నారు.

ఇది చూసి జనం "పైన మిట మిట.. కింద లొట లొట" అని నవ్వుకుంటున్నారు. ఓ వైపు కింద సర్వీస్ రోడ్డుతో 'నరకం' చూస్తుంటే, మరో వైపు ఫ్లైఓవర్ పిల్లలకు పెయింటింగులతో ముస్తాబా.. ఏందిరయ్యా ఇది..

దేంతోటి నవ్వాల్నో సమజ్ అయితలేదంటూ జనం ముక్కున వేలేసుకుంటున్నారు. కానీ మన పెద్ద సార్లు మాత్రం "నవ్వుకుంటివి గాక నాకేం సిగ్గు" అన్నట్టు బిల్డప్ ఇస్తూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కండ్లు తెరిచి రంగుల ముచ్చట పక్కన పెట్టి, రోడ్డు రిపేరు చేయిస్తే పుణ్యముంటుందని జనం కోరుతున్నారు...



## ఓటర్ల లిస్టుల లొసుగులుండొద్దు..

### దోస్తీ పెంచి దంచికొట్టాలె! కార్యకర్తలకు బీజేపీ లీడర్ల క్లాస్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 4:**

ఓటర్ల జాబితా వెరిఫికేషన్ ముచ్చటపై బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రెసిడెంట్ లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ఆఫీస్‌ల గట్టి మీటింగే నడిచింది. అంబర్‌పేట్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, నాంపల్లి నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లతో కలిసి 'సర్' పంచాయితీపై ఫుల్ డిస్కషన్ పెట్టారు. జూన్ 25 నుంచి ఈనెల 24 వరకు ఈ ఇంటింటి వెరిఫికేషన్‌లు.. ప్రతి బూత్‌లో గవర్నమెంట్ బీఎల్వో ఆఫీసర్లతో మన బీజేపీ బూత్ లెవెల్ ఏజెంట్లు కలిసి గట్టిగ పని చేయడానికి డిసైడ్ అయ్యారు. పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్లు, స్లమ్ ఏరియాలు, వలస కాలనీలకెళ్లి జనాలకు ఈ 'సర్' ముచ్చటపై అవగాహన కల్పించాలన్నరు. 2002 ఓటర్ల జాబితాతో 2025 జాబితాను మ్యాపింగ్ చేసే పనిల కార్యకర్తలు చురుగ్గా దూకాలన్నారు. అర్హత ఉన్నోళ్ల పేరు లిస్టుల ఎక్కించాలె.. లేనోళ్ల పేర్లు తీసేయాలి.. అంతా పారదర్శకంగా ఉండాలని దీపక్ రెడ్డి గట్టిగ చెప్పారు. ఒకవేళ పొరపాటున ఎవరిదైనా పేరు డిలీట్ అయితే.. నెల రోజుల్లో అభ్యంతరం పెట్టేందుకు జనాలకి ట్రైనింగ్ ఇచ్చేలా తీర్మానించారు. ఈ మీటింగ్‌ల మాజీ ఎమ్మెల్యే చింతల రామ్ చంద్ర రెడ్డి, మాజీ మంత్రి కృష్ణ యాదవ్‌తో పాటు చంద్ర శేఖర్, ఏదెల్లి అజయ్ కుమార్, గడ్డం వెంకట్ స్వామి, ప్రేమ్ కుమార్ , రాహుల్ చంద్ర , పవన్ కుమార్ , ప్రవీణ్ కుమార్, పుట్ట పాండు రంగయ్య , శ్రీనివాసులు, మోహన్ కృష్ణ , ఫణి సాయి, ధీరజ్, అరవింద్ తదితరులు పాల్గొన్నరు.





గోల్నాక ఖాద్రీబాగ్‌లో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

## బస్తీ బస్తీ తిరిగిన ఎమ్మెల్యే కాలేరు..

### సార్లను తోలుకొచ్చి తిప్పలు చూపిస్తూ గట్టి వార్నింగ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 4:**

అంబర్‌పేట నియోజకవర్గంలో బస్తీల పంచాయితీలను సెట్ చేయడానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గట్టిగనే రంగంలోకి దిగారు. ఖాద్రిబాగ్, రాహత్‌నగర్ ఏరియాలలోని బస్తీలలో అధికారుల గ్యాంగ్‌ను తోలుకొని ఆయన విస్తృతంగా తిరిగిండు. జనాలు పడుతున్న తిప్పలను క్షేత్రస్థాయిలో లైవ్‌గా చూసిండు. బస్తీలలో తిరుగుతూ పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ లీకేజీలు, వెలగని వీధి దీపాలు, గుంతల రోడ్ల ముచ్చట్లను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.. అక్కడికక్కడే అధికారుల క్లాస్ పీకిండు. "ఈ నస అంతా మాకొద్దు.. జనాలు పడుతున్న వెంటనే సాల్వ్ చేయాల్సిందే" అని ఆర్డర్ వేసిండు.



రహత్ నగర్‌లో పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు

ప్రజలకు కిర్రాక్ మౌలిక సదుపాయాలు అందించడమే తమ మెయిన్ టార్గెట్ అని చెప్పిన ఎమ్మెల్యే.. పెండింగ్‌లో ఉన్న పనులు అధికారులు ఒకరికొకరు సమన్వయంతో ఉండి జల్దీ జల్దీ పూర్తి చేయాలని గట్టి వార్నింగ్ ఇచ్చారు.



కాచిగూడ ఇన్ స్పెక్టర్ రాజశేఖర్‌కు కాంప్లైంట్ ఇస్తున్న రిపోర్టర్లు సద్దాం... ప్రవీణ్



రిపోర్టర్ సద్దాంను బెదిరిస్తున్న కాచిగూడ కమేళా కాంట్రాక్టర్

## వీడియో తీస్తే అంతు చూస్తా..

### రిపోర్టర్‌పై కాంట్రాక్టర్ పహిల్వాన్ గిరి! కాచిగూడ పీఎస్ల కేసు బుక్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూలై 4:** కాచిగూడ కమేల కాడ బషీర్ హుస్సేన్ అనే కాంట్రాక్టర్‌కి పహిల్వాన్ గిరి జెర ఎక్కువైపోయి, భూమి మీద నడవకుండా గాల్లో తేలుతున్నడు. కమేలల షెడ్లు తీసేయాలని అక్కడోళ్లను ఈయన బెదిరిస్తుంటే.. మేటర్ కవర్ చేయ డానికి పీటీ న్యూస్ రిపోర్టర్ సద్దాం అక్కడికి పోయిండు. ఇంకేముంది.. కాంట్రాక్టర్ సాబ్‌కు ఎక్కడ లేని ఈగో హర్ట్ అయిపోయింది.

"నువ్వు ఎవడవు రా వీడియోలు తీయడానికి.. ఇక్కడ ఫొటోలు తీస్తే నీ అంతు చూస్తా" అంటూ బరితెగించి రౌడీయిజం చేసిండు. అంతటితో ఆగకుండా, మళ్లీ వాట్సాప్ లో ఫోన్ చేసి.. "ఆ వీడియోలు డిలీట్ చెయ్, లేకపోతే నీ సంగతి చూస్తా" అంటూ బెదిరించిండు. కానీ కాంట్రాక్టర్ సాబ్.. జర్నలిస్టుల జోలికొస్తే ఊరుకునేదే లేదని అంబర్ పేట ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి సద్దాం హుస్సేన్ గట్టిగనే చెప్పిండు. వ్యాపారులు వాళ్ళ గోడు చెప్పుకోవడానికి పిలిస్తేనే పోయినమని, ఈ కాంట్రాక్టర్ గాడి ఫోన్ రికార్డింగ్ ప్రూఫ్‌లతో సహా పోలీసులకు అప్పజెప్పిన్రు. ఫిర్యాదు తీసుకున్న కాచిగూడ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ సారు.. "చట్టప్రకారం యాక్షన్ గట్టిగ తీసుకుంట నని, తప్పు చేసినోడికి తిప్పలు తప్పవు" అని తేల్చి పారేసిండు. జర్నలిజం జోలికొస్తే ఎంతటోడైనా సరే.. చట్టం ముందు మోకాళ్ళ మీద కూర్చోవాల్సిందేనని గ్యారెంటీ ఇచ్చిండు.

## బూత్ బూత్ తిరిగిన కాంగ్రెస్ నాయకులు..

### ఓటర్ల జాబితా పంచాయితీపై జనాలకి ఫుల్ అవేర్‌నెస్!

**ఇయ్యాల్టి న్యూస్, హిమాయత్ నగర్, జూలై 4:**

ఓటర్ల జాబితా వెరిఫికేషన్ 'సర్' ముచ్చటలో భాగంగా కాంగ్రెస్ వెబ్‌సైట్ లీడర్‌లు ఈరోజు హిమాయత్‌నగర్ డివిజన్‌లో గట్టిగనే హల్‌చల్ చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్-ఛార్జ్ బసవరాజ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బూత్ నంబర్ 33, అలాగే 14, 15 ఏరియాలలో లీడర్లంతా కలిసి ఉన్నారు. బూత్ లెవెల్ ఆఫీసర్ల తో కలిసి తిరిగిన బసవరాజ్ శ్రీనివాస్.. బూత్ ఏజెంట్లకు ఎన్యూమరేషన్ ఫామ్స్ చేతికి ఇచ్చారు. బస్తీలలో ఇంటింటికి తిరుగుతూ అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితా ఉండేలా చూసుకోండి, ఈ 'సర్' ప్రక్రియ ఎంత ముఖ్యమో జనాలకి క్లియర్‌గా వివరించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, హిమాయత్‌నగర్ డివిజన్ ప్రెసిడెంట్ నయీమ్‌తో పాటు పార్టీ ముఖ్య లీడర్లు అశోక్, మన్మోహన్, జాకీ, జైపాల్, మన్సూర్, సైదు నిర్వహించారు.

## ఫారాలు నింపకపోతే ఓట్లు గుంజేస్తారు..

### అంబర్‌పేట్‌ల ఎన్యుమరేషన్ జోరు.. గుడిసె రూబీ వార్నింగ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 4:** ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం 'సర్' ముచ్చట అంబర్‌పేట్‌ల ఫుల్ జోరందుకుంది. ప్రేమ్ నగర్ ఏరియాలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె రూబీ స్టీవెన్ సన్ లోకల్ జనాలకి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాల పేర్లు ఉన్నోళ్లంతా ఈ ఫారాలను ఒక్క తప్పు కూడా లేకుండా కరెక్ట్‌గా నింపి బూత్ లెవెల్ ఆఫీసర్ల చేతికి అందించారు. "ఒకవేళ జెర అలసత్వం చేసినా.. మీ ఓట్లు లిస్ట్ నుంచి లేచిపోతాయి జాగ్రత్త!" అంటూ జనాలకి గట్టిగా సూచించిండు. ఎవరి ఓటును వాళ్లే జాగ్రత్తగా కాపాడుకోవాలన్నాడు. ఈ కార్యక్రమంలో జి.వరలక్ష్మి, తిరుపతి గుప్తాలతో పాటు బీఎల్ఓలు షేక్ ఇక్బాల్, రవి కిరణ్, లీడర్లు మహ్మద్ వాజిద్, సాజిద్ ఖాన్ పాల్గొని ఫారాల పంపిణీని విజయవంతం చేశారు.



## బూత్‌లల్లో ఎమ్మెల్యే కాలేరు హల్‌చల్..

### ఓటర్ల జాబితా సర్వేపై జనాలకు ఫుల్ అవేర్‌నెస్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూలై 4:** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే ముచ్చట బాగ్ అంబర్‌పేట్ డివిజన్‌ల గట్టిగనే నడుస్తుంది. ఇందులో భాగంగా మల్లికార్జున్ నగర్ ఏరియాలోని బూత్ నంబర్ 32, 33 లలో లీడర్లు రంగంలోకి దిగారు. స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డితో కలిసి బూత్‌ల కాడికి పోయి జనాల ఓట్ల వివరాలను పరిశీలించారు. ఈ సర్వే ఎంత ముఖ్యమో బస్తీ జనాలకి క్లియర్‌గా వివరిస్తూ, ఓటర్ల జాబితా పేర్లు తప్పులు లేకుండా చూసుకోవాలని లీడర్లు ఫుల్ అవేర్‌నెస్ కల్పించారు. ప్రతి ఒక్కరూ ఈ సర్వేను వాడుకొని ఓటు హక్కును కాపాడుకోవాలని సూచించారు.



ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/
జనరల్ న్యూస్
శనివారం, జులై 04, 2026


# అతిపెద్ద ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

## ప్రజలపై భారం పడకుండా చూశాం: మోదీ



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4:** చురుకైన విధానాలు, విభిన్న ఇంధన వనరులు, బలమైన దౌత్య సంబంధాల ద్వారా ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభాల్లో ఒకదానిని భారత్ విజయవంతంగా అధిగమించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. సరైన సమయంలో తీసుకున్న నిర్ణయాలతో దేశ ప్రజలపై కనీస భారం పడేలా చర్యలు చేపట్టామని చెప్పారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా నవభారత్ తన సంకల్పం నుంచి వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు.రాజస్థాన్‌లోని బలోత్రా జిల్లా పచ్‌పద్రలో దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిఫైనరీ-కమ్-పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ప్రధాని నరేంద్ర మోదీ శనివారం జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా రిఫైనరీ కాంప్లెక్స్‌ను పరిశీలించిన ఆయన, రిమోట్ బటన్ నొక్కి ప్రాజెక్టును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల కారణంగా 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభాల్లో ఒకటి ఏర్పడిందని ప్రధాని పేర్కొన్నారు. అనేక దేశాలు ఇంధన కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నా యని చెప్పారు. అయితే భారత్ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి సరైన వ్యూహంతో ముందుకెళ్లిందని తెలిపారు.




# కవిత పార్టీకి బ్రేక్..

## తెలంగాణ రక్షణ సేన పేరుపై

## ఈసీ సంచలన ఆదేశాలు.. మార్పు తప్పదా..?


**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 4:**

కల్వకుంట్ల కవిత స్థాపించిన 'తెలంగాణ రక్షణ సేన'పార్టీకి ఎన్నికల సంఘం నుంచి కీలక ఆదేశాలు వెలువడ్డాయి. పార్టీ పేరుపై ప్రజల నుంచి భారీగా అభ్యంతరాలు వచ్చిన నేపథ్యంలో, ఆ పేరును కొనసాగించేందుకు వీల్లేదని ఈసీ స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో కొత్తగా ఏర్పాటైన ఈ పార్టీకి ప్రారంభ దశలోనే పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లయింది.'తెలంగాణ రక్షణ సేన' పేరుపై పలు అభ్యంతరాలు నమోదయ్యాయని ఈసీ లేఖలో పేర్కొంది. అందువల్ల పార్టీ మూడు ప్రత్యామ్నాయ పేర్లు 15 రోజుల్లో సమర్పించాలని సూచించింది. లేకపోతే పార్టీ రిజిస్ట్రేషన్ దరఖాస్తును మూసివేస్తామని హెచ్చరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త నామంపై కూడా అభ్యంతరాలు ఉన్నాయని, ఇది ఇప్పటికే ఉన్న రాజకీయ గుర్తింపులతో గందరగోళం సృష్టించే అవకాశం ఉందని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొన్నట్లు సమాచారం.అయితే ఈసీ ఆదేశాలపై కవిత తీవ్రంగా స్పందించారు. టీఆర్ఎస్ పేరు మార్చే ప్రసక్తే లేదని, ఇప్పటికే ఈసీ అభ్యంతరాలకు వివరణ ఇచ్చామని తెలిపారు. రెండు సార్లు లేఖల ద్వారా తమ వైఖరిని స్పష్టం చేసినప్పటికీ, మళ్లీ పేరు మార్చాలని సూచించడం సరైంది కాదని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై న్యాయపరమైన పోరాటానికి సిద్ధంగా ఉన్నట్లు కూడా కవిత స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

# ఈ నెల 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు

## కీలక బిల్లులు, రాజకీయ సమీకరణాలపై ఉత్కంఠ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. జులై 20వ తేదీ నుంచి ఆగస్టు 13వ తేదీ



వరకు ఈ సమావేశాలు జరగనున్నాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. జాతీయ ప్రాధాన్యత కలిగిన అంశాలపై అర్థవంతమైన చర్చలు, నిర్ణయాలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాలు జరుగుతాయని ఆయన తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సిఫార్సు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను సమావేశపరచడానికి ఆమోదం తెలిపారని రిజిజు వివరించారు. మొత్తం నాలుగు వారాల పాటు జరిగే ఈ సెషన్‌లో 19 రోజుల పాటు సభా కార్యకలాపాలు జరగనున్నాయి.ఈసారి వర్షాకాల సమావేశాలు మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో వాడీవేడిగా జరిగే అవకాశం కనిప స్తోంది. ముఖ్యంగా ప్రతిపక్ష కూటమిలో నెలకొన్న విభేదాలు, అధికార ఎన్డీయే బలాన్ని పెంచే పరిణా మాలు ఈ సెషన్‌పై ప్రభావం చూపనున్నాయి.

# నిన్న భట్టి విక్రమార్క చెప్పినవన్నీ అవాస్తవాలే: హరీశ్‌రావు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 4:** నిధులు లేవని కేసీఆర్ ఏనాడు సంక్షేమ పథకాలను ఆపలేదన్నారు మాజీ మంత్రి హరీశ్ రావు. రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారవని, నిన్న భట్టి విక్రమార్క చెప్పినవన్నీ అవాస్తవాలేనని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ మొత్తం అప్పు 5.56 లక్షల కోట్లు అని భట్టి చెప్పారని, కానీ కేసీఆర్ ప్రభుత్వం దిగిపోయేనాటికి చెల్లించాల్సిన అప్పు రూ.4.17 లక్షల కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతల అనుభవం స్కామ్‌లు చేసేందుకే ఉపయోగపడుతోందని హరీశ్ ఎద్దేవా చేశారు.



# కొండగట్టులో మహాద్భుతం.. బండ నుంచి ఉబికి వస్తున్న నీరు!

## రోగాలను నయం చేసే గుణం ఉందంటూ..

**ఇయ్యాల్టి న్యూస్, జగిత్యాల, జూలై 4:**

జగిత్యాల జిల్లాలోని కొండగట్టు పుణ్యక్షేత్రం ఎంతో పురాతనమైనది. వేల సంవత్సరాల చరిత్ర ఉందని చరిత్రకారులు చెబుతుంటారు. ఇక్కడ హనుమాన్ కొలువై ఉన్నాడు. గుట్టపైనే స్వామివారు కొలువై ఉన్నారు. అయితే గుట్ట పరిసర ప్రాంతంలో ఎప్పటినుంచో నీటి సమస్య ఉంది. దీంతో కింది నుంచి నీటిని పైకి సరఫరా చేస్తారు. ఇప్పటికీ కొండగట్టులో నీటి సమస్య వెంటాడుతుంది. ఒక వైపు నీటి సమస్య ఉన్నా.. మరోవైపు కొండగట్టులో



మెట్ల సమీపంలో అద్భుతం దర్శనమిస్తుంది. ఇక్కడ మండలాల నుంచే నీరు ఉబికి వస్తుంది. ఓ చిన్న బండ నుంచి ఈ నీరు జాలువారుతుంది. గతంలో కొంతమంది వ్యాపారస్తులు ఈ నీటి సమీపంలో ఉన్న బండలు తొలగించారు. దీంతో కొద్ది వరకు ప్రవాహం ఆగిన.. మళ్లీ ఇప్పుడు ఉబికి వస్తుంది. అయితే కొండగట్టులో.. ఎటు చూసినా వనమూలికలు ఉంటాయి. ఈ నీరు కూడా వివిధ చెట్ల నుంచి ప్రవహిస్తూ ఉంటుంది. ఒక రకంగా చెప్పాలంటే ఈ నీళ్లు ఆయుర్వేద మందుగా ఉపయోగపడుతుంది. చాలామంది అనారోగ్యం బారిన పడితే ఇక్కడికి వచ్చి నీళ్లను తాగేవారు. ఆ నీటితో రోగం నయం అవుతుందని వారి నమ్మకం. ఈ నీటికి ఉన్న మరో విశేషం ఏంటంటే.. ఎప్పుడూ చల్లగా ఉంటాయి. అంతేకాకుండా రుచికరంగా కూడా ఉన్నాయి. కరువు వచ్చినప్పుడు సమీప ప్రాంత రైతులు ఈ నీటిని తీసుకెళ్లి గ్రామంలో పూజలు నిర్వహిస్తారు. అలా చేస్తే వర్షాలు కురుస్తాయని స్థానిక రైతులు చెబుతున్నారు. అయితే ఈ జలబుగ్గ గురించి చాలామందికి తెలియదు. స్థానికులకు మాత్రమే ఇక్కడ జలబుగ్గ ఉందని తెలుసు. అయితే పూర్తిగా బండరాళ్లు ఉండడంతో అక్కడికి వెళ్లడం కష్టంగా మారింది. ప్రభుత్వం చొరవ చూపి ఈ జలబుగ్గను అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# అప్పుల పేరిట కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామా..

## రెండు పార్టీలపై బండి సంజయ్ ఫైర్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4:**


రాష్ట్రంలో గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు అప్పులు, అవినీతి, అక్రమాలు తప్ప చేసిందేమీ లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఆయన.. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. తెలంగాణలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పని వెనుక కేంద్ర ప్రభుత్వ నిధులే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు



రాష్ట్రానికి చేసింది శూన్యమని విమర్శించారు. ఈ రెండు పార్టీలు కలిసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని, ఏకంగా రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలపై తీవ్ర భారం మోపారని మండిపడ్డారు. ఇలాంటి నిర్లక్ష్యపు పాలన వల్ల తెలంగాణ భవిష్యత్తులో శ్రీలంక, పాకిస్తాన్ దేశాల తరహాలో ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అప్పుల ఊబి నుండీ రాష్ట్రం బయటపడాలంటే తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# హైదరాబాద్ ట్రిపుల్ ఐటీలో విషాదం.. ఆరో అంతస్తు నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య

**ఇయ్యాల్టి న్యూస్,హైదరాబాద్, జూలై 4:** హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రతిష్ఠాత్మక ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో విషాదం చోటుచేసుకుంది. శనివారం ఓ భవనం ఆరో అంతస్తు నుంచి దూకి 20 ఏళ్ల విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడిని ఖమ్మం జిల్లాకు చెందిన అభిరూప్‌గా పోలీసులు గుర్తించారు. శనివారం క్యాంపస్‌లోని ఓ భవనంపై నుంచి కిందకు దూకడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.



సమాచారం అందుకున్న క్యాంపస్ అధికారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

ఘటనా స్థలానికి చేరుకున్న గచ్చిబౌలి పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మహబూబ్‌నగర్ జిల్లా బయ్యారం మండల కేంద్రానికి చెందిన అభిరూప్ ట్రిపుల్ ఐటీలో రెండో సంవత్సరం చదువుతున్నాడు.

అతను గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు సమాచారం. ఒకవైపు చదువు ఒత్తిడి, మరోవైపు అనారోగ్య సమస్యలు తోడవడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆరో అంతస్తు నుంచి దూకడంతో తీవ్ర గాయాలపాలై అభిరూప్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.



# మమతకు బిగ్ షాక్..

## హ్యాండ్ ఇచ్చిన "రైట్ హ్యాండ్"

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) సంక్షోభం తీవ్రమైంది. మమతా బెనర్జీకి వరసగా షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఆమెను ధిక్కరించి తిరుగుబాటు వర్గంగా మారారు. ఇప్పుడు మమతా వెంట కొంత మంది నేతలు మాత్రమే ఉన్నారు. ఈ నేపథ్యంలో మరో ఎదురుదెబ్బ తగిలింది. టీఎంసీ పార్టీకి "రైట్ హ్యాండ్"గా పరిగణించబడే చంద్రమా భట్టాచార్య పార్టీలోని అన్ని సంస్థాగత పదవులకు రాజీనామా చేశారు. చంద్రమా నిష్క్రమణను టీఎంసీకి అతిపెద్ద ఎదురుదెబ్బగా చెబుతున్నారు.

టీఎంసీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న చంద్రమా భట్టాచార్య తన నిర్ణయాన్ని పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి ఒక లేఖలో తెలియజేసినట్లు సమాచారం. సంస్థాగత పదవుల నుంచే కాకుండా, పార్టీకి చెందిన అన్ని పదవులకు రాజీనామా చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. చంద్రమా మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితురాలిగా ఉన్నారు. టీఎంసీలో ఉన్న ప్రధాన నేతల్లో ఒకరు. పార్టీలో, ప్రభుత్వంలో ఆమెకు గట్టి పట్టు ఉండేది. ప్రస్తుతం, ఈమె కూడా రాజీనామా చేయడంతో టీఎంసీ సంక్షోభం మరింత తీవ్రమైంది.

# నా రాజకీయ ప్రస్థానంలో కీలకమైన మిడ్జిల్ ప్రజలకు కృతజ్ఞతలు: సీఎం రేవంత్ రెడ్డి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4:** 20 ఏళ్ల రాజకీయ జీవితానికి పురుడు పోసిన గడ్డపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగుపెట్టారు. జడ్పీటీసీగా మొదలై, నేడు రాష్ట్ర రథసారథిగా ఎదిగిన సీఎం రేవంత్ తనను ఆదరించిన ప్రజలకు, నడిపించిన నేలకు నమస్కరించేందుకు వచ్చారు. తొలుత నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఊర్కొండ పబ్బతి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి, తొలి ప్రయాణంలో తన వెంట నడిచిన నేతలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లాలోని మిడ్జిల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి, మిడ్జిల్ వాసులకు భావోద్వేగ పూరితమైన వేడుకగా ఈ యాత్ర నిలవనుంది.



# 'జస్ట్ వారికి విరామం ఇచ్చాం'..

## ఖమేనీ అంత్యక్రియల వేళ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4:**


ప్రస్తుతం ఇరాన్‌లో మాజీ సుప్రీం లీడర్, దివంగత అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు జరుగుతున్నాయి. ఐదు రోజుల పాటు పవిత్ర స్థలాల సందర్శనార్థం జూలై 9న ఖమేనీ అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయా దేశాలకు చెందిన పెద్దలు ఖమేనీకి నివాళులర్పిస్తున్నారు. ప్రస్తుతం ఇరాన్ శోకసంద్రంలో మునిగిపోయింది. ఇలాంటి తరుణంలో ట్రంప్ సెటైర్లు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఖమేనీ అంత్యక్రియల కోసం అమెరికా ఉద్దేశపూర్వకంగానే వారం రోజుల సమయం ఇచ్చిందని.. మేము మంచి వాళ్లం కాబట్టే అలా చేశామంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.



అమెరికా స్వాతంత్ర్య 250వ వార్షికోత్సవం సందర్భంగా మౌంట్ రష్‌మోర్‌లో జరిగిన కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. "ఖమేనీ అంత్యక్రియలు నిర్వహించుకోవడానికి మేము వారికి వారం రోజుల విరామం ఇచ్చాం. ఎందుకంటే మేము మంచి మనసున్న వాళ్లం. ఇది నిజం." అని అన్నారు. అంతేకాకుండా అమెరికా దాడులతో ఇరాన్ తీవ్రంగా దెబ్బతిందని.. ఇప్పుడు ఒప్పందం కోసం ఆ దేశమే ఆత్రుతగా ఎదురుచూస్తోందని పేర్కొన్నారు. "ఇరాన్‌ను మేము పూర్తిగా దెబ్బతీశాం. ఇప్పుడు వారు ఎలాగైనా చర్చలు జరిపి ఒప్పందం చేసుకోవాలని తహతహలాడుతున్నారు." అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో జాబ్ మేళా.. యువతకు గుడ్ న్యూస్.!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 4:** తెలంగాణ ప్రభుత్వ ఇంటర్మీడియట్ విద్యా శాఖ సహకారంతో రాష్ట్రంలోని నిరుద్యోగ వృత్తి విద్యార్థులు, యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జూలై 6 నుండి జూలై 14 వరకు ఐదు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో "అప్రెంటిస్‌షిప్-కమ్-జాబ్ మేళా-2026" నిర్వహించనుంది. స్కిల్ ఇండియా మిషన్ , నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం ద్వారా కొత్తగా ఉత్తీర్ణులైన అభ్యర్థులను ప్రముఖ పరిశ్రమలతో అనుసంధానం చేయనున్నారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, విద్యా శాఖ డైరెక్టర్ అభిలాషా అభినవ్ ప్రాంతీయ డైరెక్టర్. రవి మార్గదర్శకత్వంలో ఈ ప్రతిష్టాత్మక ఉపాధి వేదిక ఏర్పాటు కాబోతోంది.



# పెళ్లి వేడుకల్లో టేలర్ స్విఫ్ట్ ఆడంబరం.. అతిథులకు వజ్రాల గిఫ్టులు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4:**

ప్రపంచవ్యాప్తంగా ఎంతో ఆసక్తి రేపిన పాప్ సింగర్ టేలర్ స్విఫ్ట్, అమెరికన్ ఫుట్‌బాల్ స్టార్ ట్రావిస్ కెల్సీల వివాహం అంగరంగ వైభవంగా జరిగింది.



న్యూయార్క్‌లోని ప్రఖ్యాత మ్యాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో నిన్న ఈ జంట ఒక్కటైన విషయం తెలిసిందే. అయితే, పెళ్లికి ముందు రోజు జరిగిన రిహార్సల్ డిన్నర్‌లో అతిథులకు వారు ఇచ్చిన ఖరీదైన బహుమతులు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఈ వేడుకకు హాజరైన ప్రతి ఒక్కరికీ వజ్రాలు పొదిగిన షాంపైన్ ఫ్లూట్స్‌ను (గ్లాసులు) బహుమతిగా ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ నెల 2న మ్యాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లోని ఇన్ఫోసిస్ థియేటర్‌లో ఈ రిహార్సల్ డిన్నర్ జరిగింది. సుమారు 100 మంది సన్నిహితులు, కుటుంబ సభ్యులు, సెలబ్రిటీలు ఇందులో పాల్గొన్నారు. హాలీవుడ్ స్టార్స్ సెలెనా గోమెజ్, గిగీ హడిద్, బ్రాడ్లీ కూపర్ వంటి ప్రముఖులు ఈ డిన్నర్‌కు హాజరయ్యారు. వేడుక ముగిశాక బయటకు వస్తున్న అతిథుల చేతుల్లో నల్లటి వెల్వెట్ బాక్సులు కనిపించాయి. ఆ బాక్సులపై 'టీడటీ' అనే అక్షరాలు, రెండు హృదయాల చిహ్నాలు ముద్రించి ఉన్నాయి.

# ఫీజుల బకాయిలు రూ. 8 వేల కోట్లు విడుదల చేయాలి: ఆర్ కృష్ణయ్య..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 4:** రాష్ట్రంలో గత మూడేళ్లుగా పేరుకుపోయిన రూ.8 వేల కోట్ల ఫీజు రీఇంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జీవోను రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బీసీ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం మాసాబ్ ట్యాంక్ లోని హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ కార్యాలయాన్ని వందలాది మంది విద్యార్థులు ముట్టడించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి నేతృత్వంలో ఏర్పాటు చేసిన



ముట్టడి కార్యక్రమానికి మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజుల బకాయిలు చెల్లించకుండా కాలయాపన చేస్తూ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని మండిపడ్డారు. రూ.8 వేల కోట్ల బకాయిలు ఉంటే, నిన్న ప్రభుత్వం మొక్కుబడిగా కేవలం రూ.300 కోట్లు విడుదల చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "రూ.8 వేల కోట్లకు రూ.300 కోట్లు ఏ మూలకు సరిపోతాయి? విద్యార్థుల ఉద్యమాలను అణచివేయడానికే ప్రభుత్వం ఇలాంటి కంటితుడుపు చర్యలకు పాల్పడుతోంది" అని ధ్వజమెత్తారు.

## మ్యాచ్ గెలవాలని వయాగ్రా మింగుతున్న ఇంగ్లండ్ ప్లేయర్లు! ఫిఫా వరల్డ్ కప్‌ల వింత ముచ్చట!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4:** ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడేటోళ్లు ఎనర్జీ డ్రింక్స్, గ్లూకోజ్ తాగడం చూశాం కానీ.. ఏకంగా 'వయాగ్రా' గోలీలు మింగడం ఎప్పుడైనా విన్నారా? అవును భయ్యా, ఫిఫా వరల్డ్ కప్‌ల మెక్సికోతో జరగబోయే రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్ కోసం ఇంగ్లండ్ టీమ్ కెప్టెన్ హ్యారీ కెన్ అండ్ గ్యాంగ్‌కి వయాగ్రా వాడడానికి స్పెషల్ పర్మిషన్ దొరికింది.అసలు మ్యాటర్ ఏందంటే.. మ్యాచ్ జరిగే మెక్సికో 'ఎస్టాడియో అజ్టెకా' స్టేడియం భూమికి చాలా ఎత్తులో (దాదాపు 7,350 అడుగులు) ఉంది. అంత ఎత్తులో గాలి ఆడక ప్లేయర్లు ఊపిరి తీసుకోలేక చచ్చే ప్రమాదం ఉంది. అందుకే బాడీల రక్త ప్రసరణ గట్టిగ జరిగి, శ్వాస తిప్పలు కాకుండా ఉండడానికి ఇంగ్లండ్ మేనేజర్ థామస్ టుచెల్ ఈ వయాగ్రా ఐడియా వేసిండు.ఇక్కడ మెక్సికో టీంకి మస్తు రికార్డు ఉంది. ఈ గ్రౌండ్‌లో ఆడిన 89 మ్యాచ్‌ల్లో వాళ్లు రెండే సార్లు ఓడిపోయారు. ఇలాంటి తోపు టీమ్‌ని కొట్టాలంటే ఇంగ్లండ్‌కి నార్మల్ దమ్ము సరిపోదు.. అందుకే గ్రౌండ్ బయటి వాతావరణాన్ని తట్టుకొని, మెక్సికోకి షాక్ ఇవ్వడానికి ఇంగ్లండ్ ప్లేయర్స్ ఈ వింత ప్లాన్ వేసింద్రు. ఈ ముచ్చట ఇప్పుడు స్పోర్ట్స్ దునియాలో ఫుల్ వైరల్ అవుతోంది!




### ఆ సినిమాకు రీమేక్‌గా అనీల్ రావిపూడి మల్టీస్టారర్..

## ఫైనల్లీ క్లారిటీ ఇచ్చిన కీర్తి సురేష్



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4:** బ్లాక్ బస్టర్ హిట్ మిషన్ అనీల్ రావిపూడి ప్రస్తుతం తన మల్టీ స్టారర్ చిత్రం తో బిజీగా ఉన్నాడు. ఇందులో విక్టరీ వెంకటేష్, కల్యాణ్ రామ్ హీరోలుగా నటిస్తుండగా.. కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్‌గా అలరించనున్నారు. ఇటీవల ఈ మూవీ పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా స్టార్ట్ అయ్యి.. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటోంది. ఇదిలా ఉంటే.. ఈ మూవీపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచి.. ఈ సినిమా 'గురువాయూర్ అంబలనడయిల్' అనే మలయాళ చిత్రానికి రీమేక్‌గా వస్తుందంటూ పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనిని విపిన్ దాస్ దర్శకత్వంలో, పృథ్వీరాజ్ సుకుమారన్, బేసిల్ జోసెఫ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ కామెడీ మూవీ 2024లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. పెళ్లి నేపథ్యంలో సాగే ఈ వినోదాత్మక సినిమాకు రీమేక్‌గానే ఇప్పుడు అనీల్ VenkyAnil 5 x NKRAR2 రాబోతుందని నెట్టింట ప్రచారం జరుగుతోంది. అయితే.. ఇప్పటివరకు ఈ విషయంపై టీమ్ స్పందించకపోగా.. తాజాగా ఫ్యాన్స్‌తో చిట్‌చాట్‌లో పాల్గొన్న హీరోయిన్ కీర్తి సురేష్ దీనిపై క్లారిటీ ఇచ్చింది. మూవీ 'గురువాయూర్ అంబలనడయిల్' సినిమాకు రీమేక్ అంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఇది పూర్తిగా డిఫరెంట్ కంటెంట్ అండ్ ఫుల్ ఎంటర్‌టైన్మెంట్ మూవీ' అని రిప్లై ఇచ్చింది.

## బికినీ వేసుకుంటే తప్పేంటీ..?



### చూసెటోళ్ల చూస్తే మీ కేంటి.. మాళవికా మోహనన్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4:** తన బికినీ ఫోటోలపై విమర్శలు చేయడంపై మలయాళీ ముద్దుగుమ్మ మాళవికా మోహనన్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇటీవల బీచ్ లో బికినీలో హాట్ హాట్ అందాలతో కనువిందు చేసిన ఫోటోలను తన సోషల్ మీడియా వేదిక ద్వారా పంచుకోగా అవి కాస్త వైరల్ అవడంతోపాటు, ఇలాంటి బట్టలు వేసుకుంటూ మన సంస్కృతిని నాశనం చేస్తున్నారంటూ కామెంట్స్ చేసారు. అయితే ఈ విమర్శలకు ధీటుగా బదులిచ్చింది మాళవిక. "బికినీ ధరించడంలో తప్పేం ఉంది? విదేశాల్లో స్విమ్ సూట్ ధరించడం చాలా సాధారణం. మన సంస్కృతి, సంప్రదాయాలను ఎలా గౌరవించాలో, హద్దులు దాటకుండా ఉండాలో మాకు బాగా తెలుసు. ముందు మీ హద్దుల్లో మీరు ఉండండి. ఎవరినీ అంత తేలికగా విమర్శించకండి" అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చింది ఈ కేరళ కుట్టి. కాగా తమిళ, మలయాళీ సినిమాలతో బిజీగా ఉన్న మాళవికా షూటింగ్ గ్యాప్ దొరకడంతో స్నేహితులతో కలిసి మాల్దీవ్స్ ట్రిప్ ఎంజాయ్ చేస్తోంది.



## డెనిమ్ షార్ట్స్‌లో... కృతి క్యూట్ ఫోజులు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4:** టాలీవుడ్ క్యూట్ బ్యూటీ కృతి సనన్ గురించి తెలుగు సినీ ప్రియులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అద్భుతమైన అందాలు కల్గిన ఈమె తాజాగా డెనిమ్ షార్ట్స్ వేసుకుని క్యూట్ క్యూట్ ఫోజులు పెడుతూ ఫొటోలు దిగింది. నెట్టింట వైరల్ అవుతున్న ఈ ఫొటోలను మీరు కూడా ఓసారి చూసేయండి.



## 'లెనిన్' కోసం ఇద్దరు స్టార్ హీరోలు.. జోరు చూపిస్తున్న అఖిల్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4: అక్కినేని అఖిల్ హీరోగా 'వినరో భాగ్యము విష్ణు కథ' ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన 'లెనిన్' చిత్రం జూలై 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించగా, ఎస్.ఎస్. తమన్ సంగీతం అందించారు. అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నాగార్జున అక్కినేని, సూర్యదేవర నాగ వంశీ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. విడుదల తేదీ సమీపిస్తుండటంతో చిత్ర బృందం ఇప్పటికే జోరుగా ప్రమోషన్లు నిర్వహిస్తోంది. ఈ ప్రమోషన్లను మరింత గ్రాండ్‌గా నిర్వహించేలా మేకర్స్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్‌తో ప్రత్యేక ఇంటర్వ్యూను ప్లాన్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఇంటర్వ్యూలో నాగార్జున కూడా పాల్గొనే అవకాశముందని వార్తలు వినిపిస్తున్నాయి. అఖిల్, నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ ముగ్గురు కలిసి ఒకే వేదికపై కనిపిస్తే సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ప్రస్తుతం మాత్రం ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.




## బికినిలో.. అవ్నీత్ కౌర్ అందాల ఆరబోత..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4:** బాలీవుడ్ బ్యూటీ అవ్నీత్ కౌర్.. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ మొదలుపెట్టి ఇప్పుడు హీరోయిన్ గా కూడా అవకాశాలు అందుకుంటుంది. తాజాగా ఈ భామ పూల్ లో బికినీ పై అందాలు ఆరబోస్తున్న ఫోటోలు షేర్ చేసి సోషల్ మీడియాని హీటెక్కిస్తోంది.

## అందాలతో మైమరిపిస్తున్న.. యాషికా ఆనంద్ ఫొటోలు..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 4:** బిగ్ బాస్ ఫేం, తమిళ నటి యషికా ఆనంద్ కోలీవుడ్ లో వరుస సినిమాల్లో నటిస్తోంది. సోషల్ మీడియాలో హాట్ హాట్ ఫోటోలను పోస్ట్ చేస్తూ కుర్రాకారుకు నిద్రలేకుండా చేస్తోంది.







## మొగుడిని చంపేటోళ్లకి.. పెళ్లాన్ని బొందపెట్టేటోళ్ల కౌంటర్! మెట్రోల బుక్కుల లడాయి!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4:** సోషల్ మీడియాలో ఎప్పుడు ఏ ముచ్చట వైరల్ అయితదో ఎవ్వరికీ సమజ్ కాదు. మొన్నటికి మొన్న ఒక పోరి మెట్రో రైలులో కూర్చొని 'హౌ టూ కిల్ మెన్' (మగవాళ్లను చంపడం ఎలా?) అనే బుక్ చదువుతూ పెద్ద రచ్చ లేపింది. మగాళ్లంతా 'ఏందిరయ్యా ఈ ఘోరం' అని నెత్తి నోరు మొత్తుకునే లోపే.. దానికి గట్టి కౌంటర్ పడ్డది.ఇప్పుడు సేమ్ టు సేమ్ హైదరాబాద్ మెట్రోలనే ఒకాయన కూర్చొని 'భార్యను బొందపెట్టడం ఎలా?' అనే బుక్ పట్టుకొని రీడింగ్ చేస్తున్నడు. ఆ బుక్ మీద డైరెక్టర్ ఆర్జీవీ పేరు కూడా ఉంది కానీ.. అది ఆయన రాసింది కాదంట! ఈ రెండు ఫొటోలు నెట్టింట్లో ఫుల్ వైరల్ కావడంతో జనాలు తెగ నవ్వుకుంటున్నారు. "ఆ బుక్కుకు ఇదే సరైన మొగుడు" అని కొందరు కామెంట్లు పెడుతుంటే.. "ఇవన్నీ ఒరిజినల్ బుక్కులు కావు భయ్యా.. జస్ట్ ఫ్యాన్ కవర్లు తగిలించింద్రు, సీరియస్‌గా తీసుకోకండి" అని ముచ్చట్లు చెప్తున్నారు. మెట్రోలో నడుస్తున్న ఈ వింత బుక్కుల వార్ మాత్రం సోషల్ మీడియాలో గట్టిగానే నడుస్తోంది!

## మొగుడు కనిపించలేదని ఏడ్చింది..

### కట్ చేస్తే బాత్రూం టైల్స్ కింద శవాన్ని లేపింది! కిలాడీ పెళ్లాం నిర్వాకం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4:** ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఓ భార్య చేసిన దారుణం చూసి పోలీసులకే దిమ్మతిరిగి బొమ్మ కనిపించింది. 'నా మొగుడు కనిపించలేదు మొర్రో' అని 45 రోజుల పాటు బంధువులతో కలిసి యాక్టింగ్ చేసిన ఒక కిలాడీ లేడీ.. ఆఖరికి తానే ఆయన్ను చంపేసి బాత్రూం టైల్స్ కింద పూడ్చిపెట్టిన ఘోరం బయటపడ్డది.సురేంద్ర కుమార్ శర్మ అనే ఆయన మే 18 నుంచి కనిపించకుండా పోయాడు. పెళ్లాం రూబీ మాత్రం 'ఎక్కడికో పోయిండు.. వచ్చేస్తాడులే' అని నమ్మిస్తూనే, మే 26న పోలీసులకు మిస్సింగ్ కంప్లైంట్ ఇచ్చింది. సీన్ కట్ చేస్తే.. మొన్న శుక్రవారం ఏదో పాత కేసు వెరిఫికేషన్ కోసం పోలీసులు వాళ్ల ఇంటికి పోయారు. అక్కడ రూబీ ప్రవర్తన చూసి పోలీసులకు డౌట్ వచ్చింది. ఇల్లంతా జల్లెడ పడుతుంటే.. బాత్రూంలో కొత్తగా వేసిన టైల్స్ కనిపించాయి.'ఏందో ఇక్కడ ఏదో తేడా కొడుతుంది' అని పోలీసులు ఆ టైల్స్ పీకి తవ్వి చూస్తే.. లోపల కుళ్లిపోయిన సురేంద్ర శవం బయటపడ్డాడు! దాంతో అందరూ షాక్ తిన్నారు. మొగుడిని ఖతం చేయడమే కాకుండా.. ఎవరికీ డౌట్ రాకుండా ముందే మేస్త్రీని మాట్లాడి పెట్టుకొని, శవం మీద మట్టిపోసి పైన ప్లాస్టరింగ్ చేసి కొత్త టైల్స్ వేయించుకుంది. పోలీసులు రూబీని లోపలికి తోసి.. ఈ మర్డర్ ప్లాన్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారో అని గట్టిగనే దంచుతున్నారు!





## కాకుల్ని కోసి తిని ఎంజాయ్ చేయండ్రి..

### నెట్టింట్ల ఒకాయన వింత పిలుపు.. జనాలు ఫుల్ ఫైర్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 4:** మన దేశంలో రకరకాల మనుషులు, వాళ్ల తిండి ముచ్చట్లు ఉంటాయి కానీ.. ఈయన చెప్పిన ముచ్చట వింటే మాత్రం ఎవరికైనా పిచ్చెక్కిపోవాల్సిందే! 'కాకులను పట్టుకొని కోసి తినండి.. మస్తు ఎంజాయ్ చేయండి' అంటూ ఒకాయన చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది.ఈ వింత వ్యవహారం ఎక్కడ జరిగిందో క్లారిటీ లేదు కానీ.. ఒకాయన తన దోస్తులతో కలిసి కాకుల వేటకు పోయిందంట. ఒక చెట్టు మీద ఐదు, ఇంకో చెట్టు మీద నాలుగు.. ఇలా మొత్తం 13 మంది కాకి పిల్లలను పట్టుకున్నానని గర్వంగా చెప్తున్నాడు. అంతేకాదు, ఆ పట్టుకున్న కాకి పిల్లల ఎంపిక తన భుజాల మీద, తల మీద కూర్చోబెట్టుకొని.. "అందరూ కాకులను తిని ఎంజాయ్ చేయండి" అని పబ్లిక్‌కి పిలుపునిచ్చాడు. ఈ వీడియో చూసిన నెటిజన్లు మాత్రం అస్సలు ఊరుకుంటలేరు. "అరేయ్ భయ్యా.. ఊర్లో ఉన్న కాకుల మీరే పట్టుకొని తినేస్తే.. రేపు పొద్దున చనిపోయిన పెద్దలకు పిండాలు పెట్టడానికి కాకులు ఎక్కడి నుంచి వస్తాయిరా నాయనా!" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తూ సదరు వ్యక్తిపై ఫుల్ ఫైర్ అవుతున్నారు.

ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396